# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 4 | సంచిక: 105 | పేజీలు: 5 | వెల: రూ.3/- | శనివారం 25 జులై 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# నీట్‌పై లోక్‌సభలో రభస

### నిరసనల హోరులో వందేమాతరం.. రాజ్యసభలో ప్రవేశపెట్టిన కేంద్రం



**న్యూఢిల్లీ, జులై 24 (ప్రభాత ఉదయం):**

జాతీయ గేయం 'వందేమాతరం'కు జాతీయ గీతంతో సమానంగా చట్టభద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ (అమెండ్‌మెంట్) బిల్లు, 2026'ను ప్రవేశపెట్టింది. నీట్-యుజి పేపర్ లీకేజీ వివాదంపై విపక్ష ఎంపీలు తీవ్రస్థాయిలో నినాదాలు చేస్తున్నప్పటికీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తరపున హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఈ ప్రతిపాదనను సభ ముందుకు తెచ్చారు. ఈ నూతన ప్రతిపాదిత బిల్లు 1971 నాటి 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ యాక్ట్'ను సవరిస్తుంది. ప్రస్తుతం ..మిగతా 2లో

# ఎన్టీఏపై ఉక్కుపాదం

### ప్రక్షాళన చేపట్టిన కేంద్రం

### 47 మంది అధికారులు తొలగింపు.. నివేదికల ఆధారంగా చర్యలు

**న్యూఢిల్లీ, జులై 24 (ప్రభాత ఉదయం):**

నీట్ పేపర్ లీక్, పెరుగుతున్న విద్యార్థుల నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, శుక్రవారం కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నీట్ పేపర్ లీక్‌లో ప్రమేయం ఉన్న 47 మంది అధికారులను ..మిగతా 2లో





# డ్రగ్స్‌పై ఉక్కుపాదం

### కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులకు సిఎం రేవంత్ అదేశాలు

**హైదరాబాద్, జులై 24 (ప్రభాత ఉదయం):**

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాన్నే బాధ్యులను చేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో క్యాంపస్ బయట జరిగే యాక్టివిటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ‑ుద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నెంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్

# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు

### ఓఆర్ఆర్ లోపల... ప్రభుత్వ భూముల గుర్తింపు

**పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల భూముల సేకరణ**

**528 చదరపు అడుగుల విస్తీర్ణం, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్ల నిర్మాణం**

**ఒక్కో ఇంటి నిర్మాణానికి అయ్యే 11 లక్షల ఖర్చులో ఐదు లక్షల సబ్సిడీ**

**తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ప్లాట్లు... క్యూర్ పరిధిలో ఇళ్ల నిర్మాణంపై సిఎం రేవంత్ సమీక్ష**



**హైదరాబాద్, జులై 24 (ప్రభాత ఉదయం):**

నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని, ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు. క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ప్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్దిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ప్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను వెంటనే గుర్తించి ఇళ్ల నిర్మాణానికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని ..మిగతా 2లో

# 20 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు

### విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లుగా ఏర్పాట్లు

### భద్రాద్రి జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 24 (ప్రభాత ఉదయం):**

సింగరేణి బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే సంస్థ ఉనికికే తీవ్ర ప్రమాదమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానిం చారు. భద్రాద్రి జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, గతంలో వేలంలో పాల్గొనకపోవడం వల్లే రెండు బొగ్గు బ్లాకులు ప్రైవేటు పరం అయ్యాయని, ..మిగతా 2లో

### కేంద్ర మంత్రి రవ్‌నీతిసింగ్ బిట్టు

# రాజీనామా

### రాజ్యసభ సభ్యత్వం ముగియడంతోనే

**న్యూఢిల్లీ, జులై 24 (ప్రభాత ఉదయం):**



పంజాబ్ బీజేపీ సీనియర్ నేత, కేంద్ర రైల్వే శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇటీవల ఆయన రాజ్యసభ సభ్యత్వం కూడా ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జరగనున్న పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించేందుకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రవ్‌నీత్ సింగ్ బిట్టు రాజ్యసభ సభ్యుడిగా ఉన్న పదవీకాలం జూన్‌లో ముగిసింది. రాజ్యసభ ..మిగతా 2లో

### కాక్రోచ్ ఆందోళనలకు

# కేటీఆర్ సంఘీభావం

### ఇందిరాపార్క్ ధర్నాలో కెటిఆర్ డిమాండ్




**హైదరాబాద్, జులై 24 (ప్రభాత ఉదయం):**

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని ..మిగతా 2లో

# 20 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు

**మొదటి పేజీ తరువాయి...**

తమ ప్రభుత్వం వచ్చాక ఈ పరిస్థితిని మార్చి సింగరేణిని వేలం పాటల్లో పాల్గొనేలా అనుమతులు ఇచ్చామని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా రాబోయే 20 సంవత్సరాలకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగానే ఈ క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేరుకుపోయిన బకాయిలను తాము అధికారంలోకి వచ్చాక సమన్వయంతో సరిచేస్తున్నామని స్పష్టం చేశారు. పదేళ్ల క్రితం బిఆర్ఎస్, బిజెపిలు అధికారంలో ఉన్నపడు నోరు మెదపకుండా, తాడిచెర్ల బ్లాకన్ను అడ్డుపెట్టుకుని ఇపడు సింగరేణిపై నకిలీ ప్రేమ ఒలకబోస్తున్నారని, ఈ విషయాన్ని కార్మికులు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్‌కు తగ్గట్టుగా సరైన ప్రణాళికలు రూపొందించకపోవడం వల్లే నేడు తీవ్ర బొగ్గు కొరతను ఎదుర్కోవాల్సి వస్తోందని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని స్పష్టం చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిని భట్టితదితరులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. గనిలోకి స్వయంగా వెళ్లి బొగ్గు నాణ్యతను పరిశీలించి, బొగ్గు ఉత్పత్తి, గని పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించాను. రాష్ట్ర భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వేలం పక్రియలో చురుగ్గా పాల్గొని కొత్త బొగ్గు బ్లాకులను సొంతం చేసుకోవాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక సింగరేణికి కేటాయించడం శుభపరిణామం. అలాగే భవిష్యత్ అవసరాల దృష్ట్యా పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక కూడా సింగరేణికే దక్కేలా మన ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇస్తున్నట్లు వెల్లడించారు. సింగరేణి ప్రయోజనాల పరిరక్షణె ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని భట్టి అన్నారు.




## కాక్రోచ్ ఆందోళనలకు
# కేటీఆర్ సంఘీభావం

**మొదటి పేజీ తరువాయి...**




కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోం దని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరపున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ. మేక ఇన్ ఇండియా అడిగితే లీక ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెపకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయికి ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీకష్టట ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థులను కొడుతుంటే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. పేపర్ లీకక్ను తనకు సంబంధం ఏంటని, యూత్ కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి ఉందా అంటూ మండిపడ్డారు. వాళ్లు దేశంలో ఏం జరిగినా కేసీఆర్, కేటీఆర్‌దే తప్పు అంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆరే గుర్తు వస్తున్నారని కేటీఆర్ చురకలు అంటించారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# జనావాసాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు

**మొదటి పేజీ తరువాయి...**

సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న ఖాళీ ప్రభుత్వ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్థలాలను గృహ నిర్మాణం కోసం వినియోగించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఖాళీ ప్రభుత్వ భూముల గుర్తింపు పక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు నగరానికి చేరువలోనే గృహాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలకష్టట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే పక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం

**మొదటి పేజీ తరువాయి...**



ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం.. ఈ మూడు దశలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం తెలిపారు. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని అన్నారు. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# నీట్‌పై లోక్‌సభలో రభస

**మొదటి పేజీ తరువాయి...**

జాతీయ పతాకం, రాజ్యాంగం, జాతీయ గీతాన్ని (జనగణమన) అవమానించడం నేరం. ఈ నేరానికి గరిష్ఠంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించే నిబంధన ఉంది. సవరణ బిల్లు ప్రకారం, ఇకపై జాతీయ గేయం 'వందేమాతరం' అలాపనకు ఆటంకం కలిగించినా లేదా దానికి అవమానం కలిగించినా కూడా నేరంగా పరిగణించబడుతుంది. దీనికి కూడా గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది.

**విపక్షాల తీవ్ర అభ్యంతరం**

ఈ బిల్లు ప్రవేశపెట్టడాన్ని కమ్యూనిస్ట్ పార్టీలకు చెందిన ఎంపీలతో పాటు 'ఇండియా' కూటమి ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. సీపీఐ ఎంపీ పి. సందోష్ కుమార్, సీపీఐ(ఎమ్) ఎంపీ జాన్ బ్రిట్టాస్ బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడారు. తాము వందేమాతరాన్ని గౌరవిస్తామని, అయితే ఈ బిల్లు రవీంద్రనాథ్ ఠాగూర్, బంకిం చంద్ర ఛటోపాధ్యాయల మధ్య విభజన తెచ్చేలా ఉందంటూ సందోష్ కుమార్ ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ ఆందోళనల నుంచి, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ప్రభుత్వం "దేశభక్తిని సృష్టించే" ప్రయత్నం చేస్తోందని విపక్ష నాయకులు ఆరోపించారు. మరోవైపు లోక్‌సభలోనూ నీట్ యూజీ 2026 అక్రమాలపై విపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, నీట్ అంశంపై సమగ్ర చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, షరతులు విధించవద్దని విపక్షాలను కోరారు. పేపర్ లీకేజీలపై కఠిన చట్టం తేనున్నట్లు ప్రధాని మోదీ ఇదివరకే హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయినప్పటికీ విపక్షాల నిరసనలు తగ్గకపోవడంతో లోక్‌సభ కూడా సోమవారానికి వాయిదా పడింది.

# ఎన్టీఏపై ఉక్కుపాదం

**మొదటి పేజీ తరువాయి...**

తొలగించింది. అంతేకాకుండా, వారిపై వచ్చిన నివేదికల ఆధారంగా కొంతమంది అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ నిర్ణయించింది. ఏజెన్సీ నిర్మాణం, పనితీరులో సమగ్ర మార్పు ప్రక్రియను ప్రారంభించింది. విద్యా మంత్రిత్వ శాఖ ప్రకారం, పరీక్షా విధానాన్ని మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా, జవాబుదారీగా మార్చేందుకు, ఎన్టీఏ పూర్తిగా ప్రక్షాళన చేసే దిశగా ఈ చర్య ఒక ముఖ్యమైన ముందడుగు. నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులలో పెరుగుతున్న ఆగ్రహం కారణంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఏఎన్ఐ నివేదిక పేర్కొంది. గురువారం అంతకుముందు, కేంద్ర ప్రభుత్వం 17 మంది ఐఏఎస్ అధికారులను మారుస్తూ భారీ మార్పులు చేసింది. ఉన్నత విద్యాశాఖ ప్రస్తుత కార్యదర్శిని ఆయన పదవి నుంచి తొలగించారు. ఆయన స్థానంలో 1994 బ్యాచ్ ఐఏఎస్ అధికారి నరేష్ పాల్ గంగ్వార్ నియమితులయ్యారు.

# కేంద్ర మంత్రి రవ్‌నీతిసింగ్ బిట్టు రాజీనామా

**మొదటి పేజీ తరువాయి...**

సభ్యత్వం లేకపోవడంతో ఆయన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం. వచ్చే ఏడాది జరగనున్న పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బలమైన నాయకుడిగా బిట్టును ముందుకు తీసుకురావాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధికారంలో ఉన్న పంజాబ్‌లో పార్టీ బలోపేతంపై ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా హిందువులు, సిక్కులు, దళితులు, ఇతర వెనుకబడిన వర్గాల (ఓబీసీ) ఓటర్లను ఆకర్షించే వ్యూహంపై ఆయన పనిచేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బీంత్ సింగ్ మనవడైన రవ్‌నీత్ సింగ్ బిట్టు గతంలో కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉన్నారు. 2024లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ విజయం సాధించలేకపోయారు. తర్వాత కాంగ్రెస్ నాయకుడు కేసీ వేణుగోపాల్ ఖాళీ చేసిన రాజస్థాన్ రాజ్యసభ స్థానానికి నామినేట్ కావడంతో కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇటీవల పంజాబ్‌కు సంబంధించిన పలు సున్నిత అంశాలపై బిట్టు తన అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తం చేశారు. ముఖ్యంగా నటుడు దిల్జిత్ దోసాంజ్ నటించిన 'సట్లజ్' చిత్రాన్ని విమర్శిస్తూ, అది సమాజంలో ఉద్రిక్తతలు పెంచే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు కూడా పంజాబ్ రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర జనాభాలో సిక్కులు సుమారు 58 శాతం, హిందువులు 39 శాతం ఉండగా, దళితులు దాదాపు 32 శాతం, ఓబీసీలు సుమారు 16 శాతం ఉన్నట్లు అంచనాలు ఉన్నాయి. ఈ ప్రధాన సామాజిక వర్గాలన్నింటినీ ఆకర్షించే వ్యూహంతో బీజేపీ ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# విద్యార్థుల ముసుగుల్లో... అరాచక శక్తులు వైరవిహారం

## పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు
## విద్యార్థుల చేతుల్లో రాళ్లు ఎక్కడినుంచి వచ్చాయి
## విపక్షాలు పార్లమెంట్‌కు రాకుండా ఎగదోశా రు.
## పాక్ కు చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లు సీజ్
## గతంలో అన్ని రాష్ట్రాల్లో పేపర్లు లీక అయితే వారంతా రాజీనామా చేశారా
## మీడియా సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, జులై 24 (ప్రభాత ఉదయం):

ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో మతతత్వ, కమ్యూనిస్ట్ శక్తులు అరాచకం సృష్టించాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజరు విమర్శించారు. అలాగే పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్ర కూడా చేశారని మండిపడ్డారు. అందులో భాగంగానే దేశ వ్యతిరేక నినాదాలు చేశారని ఆరోపించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ పోలీసులు, జర్నలిస్టులపై దాడులతో పాటు అసభ్యంగా ప్రవర్తించారని వివరించారు. పోలీసుల తలలు పగిలినా ఎక్కడా ఫైరిరగ్ చేయలేదని గుర్తు చేశారు. ఈ సమయంలో 118 మంది పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితుల్లో అరాచక శక్తులపై తప్పనిసరిగా పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని వివరించారు. నీట్ పేపర్ లీక వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని అన్నారు. అందుకే ఈ విషయంలో అందరికంటే ప్రధాని మోదీ ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. పేపర్ లీక చేసిన నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక కోర్టును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీబీఐ ఇప్పటికే 11 మంది ఫ్యాకల్టీతో సహా 17 మందిని అరెస్ట్ చేశారని వివరించారు. విద్యార్థుల ఆందోళనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రదాన్ క్షమాపణలు చెప్పారని అన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించి.. వాటి ఫలితాలు కూడా ప్రకటించారని వివరించారు. పాకిస్థాన్ నుంచి సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తూ ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారని అన్నారు. అందుకే ఆ దేశానికి చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను కేంద్రం బ్లాక చేసిందని చెప్పారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కోరుతున్నానని తెలిపారు. నీట్‌కు, ఆర్టికల్ 370 రద్దుకు సంబంధం ఏమిటి నీట్‌కు, ఆజాద్ కాశ్మీర్‌కు సంబంధం ఏమిటి నీట్‌కు బంగ్లాదేశ్, పాకిస్థాన్, నేపాల్, శ్రీలంకకు సంబంధం ఏమిటి నీట్‌కు సనాతన ధర్మానికి, రాముడికి, సీతమ్మకు సంబంధమేమిటి అని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజరు సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థులెవరూ దేశ ద్రోహ నినాదాలు చేయబోరని పేర్కొన్నారు. డాక్టర్ కావాలనుకునే విద్యార్థులెవరూ రాళ్లు విసరరని పేర్కొన్నారు. లాఠీలు పట్టుకోరని, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించరని అన్నారు. పార్లమెంట్‌లో ఎందుకు చర్చలకు సిద్ధంగా లేరంటూ విపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. చర్చలతో రాద్ధాంతాలు చేసి రాజకీయం చేయడమే వాళ్ల లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకై రెండు నెలలు దాటినా కాంగ్రెస్, ప్రతిపక్షాలు ఏనాడూ దీనిపై పెదవి విప్పలేదని చెప్పారు. కాక్రోచ్ పార్టీ ధర్నాలతో మొన్న సడెన్‌గా ప్రధాని నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ కుట్ర చేసిందని ఆరోపించారు. నీట్ సమస్య పరిష్కారం, విద్యార్థుల భవిష్యత్తుపై ఇండియా కూటమికి ఆలోచనే లేదని చెపకొచ్చారు. మోదీని దించి కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌ను ప్రధానిని చేయడమే వాళ్ల ఏకైక లక్ష్యమని అన్నారు. అందుకోసమే ప్రధాని, హోం, విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. అయినా కాంగ్రెస్ చేస్తే సంసారం, ఇతరులు చేస్తే వ్యభిచారమా అని విపక్ష తీరు పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వ హయాంలో ప్లస్ 2 పేపర్ లీకైతే కేజ్రీవాల్ సారీ చెప్పారా సీఎంతో రాజీనామా చేయించారా అని ఆ పార్టీ నేతలను ప్రశ్నించారు. కర్నాటకలో టెన్త్ క్లాస్, పీయూసీ పేపర్ లీకైతే సీఎంతో, విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించారా అని కాంగ్రెస్ నేతలను ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్, అఖిలేష్ యాదవ్ ప్రభుత్వ హయాంతో ఎన్నోసార్లు పేపర్ లీక అయ్యాయని గుర్తు చేశారు. మరి వారు రాజీనామా ఎందుకు చేయలేదంటూ విపక్షాలను బల్లగుద్ది ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ పేపర్ లీకైతే నాటి సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. కేరళలో ఎల్‌డీఎఫ్ పాలనలో స్టేట్ పబ్లిక సర్వీస్ కమిషన్ పరీక్షల్లో భారీగా అవకతవకలు జరిగితే పినరయి విజయన్ ఎందుకు సీఎం పదవికి రాజీనామా చేయలేదని అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రభుత్వం అంటేనే పేపర్ లీక ప్రభుత్వంగా మారిందని.. ఇది నిజం కాదా అని ప్రశ్నించారు. నాడు ఎంసెట్ పేపర్, టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పేపర్, ఎస్ఎస్‌సీ తెలుగు, హిందీ పేపర్లు లీకయ్యాయన్నారు. పరీక్షలంటే పేపర్లు అమ్ముకుని విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిపలు చెరిగారు. మరి ఆనాడు కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా అని నిలదీశారు. తాను గ్రూప్ -1 పేపర్ లీకష్టట పోరాటం చేస్తుంటే ఏమైందో మీరంతా చూశారని చెప్పారు. టెన్త్ పేపర్ లీక చేస్తే వాడిని పట్టుకోకుండా తనపై కేసు పెట్టి అరెస్ట్ చేసి జైలుకు పంపారని గుర్తు చేసుకున్నారు. ఇన్ని తప్పిదాలు చేసిన బీఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా పేపర్ లీకష్టట ధర్నా చేయడమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా చౌక్ ను ఎత్తేసినోడు ఈరోజు ధర్నాకు కూర్చుంటే ఇందిరా పార్క్, ఎన్టీఆర్ స్టేడియం నవ్వుతున్నయంటూ వ్యంగ్యంగా అన్నారు. కనీసం పుట్టినరోజు కూడా నిజాలు చెప్పలేదు. నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నాడంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ మండిపడ్డారు. ట్విట్టర్ టిల్లు బినామీ సంస్థ గ్లోబరీనా నిర్వాకం వల్ల 27 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే కనికరం లేకుండా వాళ్ల తల్లిదండ్రులపై లాఠీఛార్జ్ చేయించిన ఘటనలు మర్చిపోగలమా అని పేర్కొన్నారు. మీ బినామీ సంస్థ వల్ల అంత మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే ఎందుకు రాజీనామా చేయలేదని బీఆర్ఎస్ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇదే విషయంపై కేటీఆర్‌ను నిలదీయండి. అపడైనా బుద్ధి వస్తుందంటూ జెన్ జీ తరం పిల్లలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు.

# జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండిస్తు రాజేంద్రనగర్ మండలంలో నిరసనలు





ర్యాలీగా వచ్చి ఆరాంఘర్ చౌరస్తాలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులుు



ర్యాలీలో పాల్గొన్న ఎస్ ఎఫ్ ఐ నాయకులు

**బుద్వేల్, జూలై 24 (ప్రభాత ఉదయం)**

నీట్ పేపరు లీక్ కావడానికి బాధ్యత వహిస్తు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంధ్ర ప్రధాన్ తన పదవి కి వెంటనే రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆరాంఘర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ధర్మేంధ్ర ప్రధాన్ రాజీనామ చేయాలంటు నిరసన చేపడుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ధర్మేంధ్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థులకు మద్దతుగా కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ నిరసనకు దిగితే ఆయన పట్ల పోలీసులు అమానుషంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. విద్యార్థులు భావి భారత పౌరులని, వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నిరసన కార్యక్రమంలో కాటేదాన్, మైలావుపల్లి, రాజేంద్రనగర్ డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ ధనుంజయ, టి ప్రేంగౌడ్, పడమటి శ్రీధర్ రెడ్డి, నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా, మహేశ్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, ఎం ప్రభాకర్రెడ్డి, సందీప్, లక్ష్మారెడ్డి, శేఖర్, అంజనేయులు, ఖలీల్, మహ్మద్ గౌస్ అలీ, సనా ఉల్లా, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, బొల్ల వెంకటేశ్, ప్రభాకర్ రెడ్డి, యేసు, ప్రశాంత్, నాని, రాజు, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో....**

విద్యార్థి, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం ఎస్ఎఫ్ ఐ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండలంలో ర్యాలీ, బంద్ నిర్వహించారు. ఎస్ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రణయ్ కుమార్, రాజేం ద్రనగర్ మండల కార్యదర్శి శ్రీకాంత్ ల నాయకత్వం లో బంద్ కొనసాగింది. నీట్ పేపరు లీక్ కు బాధ్యత వహించి ధర్మేంధ్ర ప్రధాన్ రాజీనామ చేయాల్సిందేనన్నారు. కాక్రోచ్ జనతా పార్టీ డిల్లీలోని జంతర్ మం తర్ వద్ద శాంతియుతంగా నిరసన చేపడుతుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థులపై లాఠి చార్జి చేయించిందన్నారు. నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జె తనిష్క్ యాదవ్, సంజయ్, రేవాన్, నాగని అభినవ్, శ్యాంసన్, మహేష్, వినయ్, విష్ణు, లు పాల్గొన్నారు.



## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**షాద్‌నగర్‌లో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం..**


**కాంగ్రెస్ హామీల అమలుపై విమర్శలు..**

**రైతులు,మహిళల సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని తోకల శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

**రాజేంద్రనగర్,జులై24(ప్రభాత ఉదయం)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు.షాద్‌నగర్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యంగా రైతులు,మహిళలు ఆశించిన మేరకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందలేదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోందని పేర్కొన్నారు.బహదూర్‌గూడ ప్రాంతంలో సుమారు 650 ఎకరాల భూసేకరణతో పాటు 350ఎకరాల్లో డంపింగ్ యార్డు ఏర్పాటు పేరుతో రైతుల భూములను స్వాధీనం చేసుకునే చర్యల వల్ల రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.మహిళలకు సంబంధించి ఎన్నికల సమయంలో ప్రకటించిన మహాలక్ష్మి పథకం సహా పలు ఆర్థిక సహాయ హామీల అమలుపై ప్రజల్లో అనేక సందేహాలు,ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు.అర్హులైన ప్రతి మహిళకు హామీల ప్రకారం లబ్ధి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహిళల స్వయం ఉపాధి,ఉపాధి అవకాశాలు,భద్రత వంటి అంశాల్లో ప్రభుత్వం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.అలాగే ఎన్నికల హామీల అమలులో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు.అదేవిధంగా,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాల్లో దేశం అభివృద్ధి,సంక్షేమం,మౌలిక సదుపాయాలు,డిజిటల్ సేవలు,విదేశాంగం,జాతీయ భద్రత తదితర రంగాల్లో విశేష పురోగతి సాధించిందని బీజేపీ విశ్వసిస్తోందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు,మోర్చా అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## పూరి జగన్నాథ్ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**బుద్వేల్, జూలై 24 (ప్రభాత ఉదయం)**

లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీ లో పూరి జగన్నాథ్ రథయాత్ర ను పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు. ముందుగా ఆయన పూరి జగన్నాథ స్వామిని దర్శించుకున్నారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని స్వామి వారిని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కాటేదాన్‌లో ఘనంగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాస గోరింటాకు మహోత్సవం

**రాజేంద్రనగర్,జులై24(ప్రభాత ఉదయం)**

కాటేదాన్‌లోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని అమ్మవారికి గోరింటాకు (మెహందీ)సమర్పించే ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు లేత ఆకుపచ్చ రంగు చీరలు ధరించి,చేతులకు గోరింటాకు అలంకరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు.ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సోమ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ...ఆషాఢ మాసంలో అమ్మవారికి గోరింటాకు సమర్పించడం సాంప్రదాయబద్ధమైన విశిష్ట ఆచారమని,ఈ పూజల్లో పాల్గొన్న మహిళలకు అమ్మవారి అనుగ్రహం,కుటుంబాల్లో ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు.కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ అర్థం లక్ష్మయ్య గుప్తా,ప్రధాన కార్యదర్శి వీరబొమ్మ సురేష్ గుప్తా,కోశాధికారి కొండా కృష్ణయ్య గుప్తా,వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాసులు గుప్తా,అదనపు కార్యదర్శి గుడిపల్లి శేఖర్ గుప్తాతో పాటు మహిళా భక్తులు బొగ్గారపు భారతమ్మ,సోమ నీరజ,అర్థం సంధ్యారాణి,బలుసా మౌనిక,రాణి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి కేటీఆర్

**బుద్వేల్, జూలై 24 (ప్రభాత ఉదయం)**



యువత కు స్ఫూర్తిగా, రైతు, విద్యార్థి, మహిళలందరికి అండగా నిలిచే నాయకునిగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కు మంచి పేరుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఉ ప్పరపల్లి లోని పార్టీ కార్యాలయ 0 ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పం పిణీ చేశారు. వివిధ బస్తీలలో జరిగిన కేటీఆర్ జన్మదిన వేడుకలలో మాజీ కార్పొరేటర్ పి అర్చన జయ ప్రకాశ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, గుమ్మడి కుమార్ పాల్గొన్నారు.

**ప్రజలే ప్రాణంగా.. ప్రజాసేవే ధ్యేయంగా....... అనునిత్యం శ్రమించే నాయకుడు, యువతకు స్ఫూర్తి కే టీ ఆర్**

ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం.. అభాగ్యులకు కొండంత అండ" గా నిలిచిన కేటీఆర్ ప్రజాసమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణను ప్రపంచ పటంలో అగ్ర పదంలో నిలిపిన కఠోర శ్రామికుడు మా అన్న రామన్న అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సరికొండ దుర్గేష్, వీర్లపల్లి నవీన్ కుమార్ , బండ్ల నరేందర్, గిరిబాబు, ప్రవీణ్ ,నాగేష్, యాదగిరి, రాజు, వెంకటేష్ గౌడ్, నిష్కల్ రెడ్డి, విజయ్, హనుమాన్ జి, అకిరా నందన్, సునీల్ గౌడ్, ఎల్లయ్య, రాజిరెడ్డి ,నీరజ్ ,సతీష్,,అనుదీప్ రెడ్డి, నవదీప్, రవి కిరణ్, బాలు, ప్రదీప్, ప్రవీణ్ రాజ్ , శివ లు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కే టీ ఆర్ జన్మదినం సందర్భంగా ఉప్పర్ పల్లి లో కేక్ కట్ చేస్తున్న బీ ఆర్ ఎస్ నాయకులు పొరెడ్డి ధర్మారెడ్డి



బోనాల పండుగ పై వివిధ శాఖలు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

## బోనాలు, మిలాద్-ఉన్-నబి పండుగల పురస్కరించుకుని సమీక్ష సమావేశం నిర్వహించిన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్ , జూలై 24 (ప్రభాత ఉదయం) :**

రాబోయే బోనాల పండుగ, మిలాద్-ఉన్-నబి పండుగలను పురస్కరించుకుని, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్ల విభాగాల అధిపతులు, అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బోనాల పండుగ వేడుకలను దృష్టిలో ఉంచుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉ ంచడంతో పాటు దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టాలన్నారు . రహదారులపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చివేయాలని సూచించారు. అన్ని వీధి దీపాలు తప్పకుండా వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జోన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులన్నింటినీ బోనాల పండుగ ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.


**మిలాద్ ఉన్ నబీ సందర్భంగా...**

రాబోయే మిలాద్-ఉన్-నబి పండుగ ఏర్పాట్లపై కూడా ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పండుగల వేళ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని 6 సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, సూపరింటెండెంట్లు, వివిధ విభాగాల అధికారులు, ఎంటమాలజీ అధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకోవడానికి శని, ఆది వారాలలో ప్రత్యేక శిబిరాలు

**రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్టోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**

**బుద్వేల్ , జూలై 24 (ప్రభాత ఉదయం) :**



రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో శని ఆది వారాలలో ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకోవడానికి, పూర్తి చేసి తిరిగి ఇవ్వడానికి శని, ఆదివారాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు నియోజకవర్గ ఎలక్ట్రోల్ ఆఫీసర్, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గం పరిధిలో 6,35,283 మంది ఓటర్లుండగా ఇప్పటి వరకు 3,26,785 మంది ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుని (డిజిటలైజెడ్) ఆన్ లైన్ చేయడం జరిగిందన్నారు. అంటే నియోజకవర్గం లో 51.44 శాతం పూర్తయిందన్నారు. ఇంకా 2,78,670 మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలు రావాల్సి ఉన్నాయన్నారు. 29, 828 మంది ఓటర్ల అడ్రస్ లు తెలియడం లేదన్నారు.

**ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోండి :**

శని, ఆదివారాలలో అన్ని బస్తీలలో ఉన్న పోలింగ్ బూత్ ల వద్ద, బస్తీ ప్రధాన కూడళ్ల వద్ద, కాలనీలలో, కమ్యూనిటీ హాల్ లలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలలో బీ ఎల్ ఓ లు, వివిధ విభాగాల సిబ్బంది అందుబాటులో ఉండి ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుంటారన్నారు. ఈ రెండు రోజులలో ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి ఇవ్వాలన్నారు. ఆలస్యం చేస్తే ఓటు పోయే ప్రమాదం ఉందన్నారు.

**ఆగస్టు 3 తర్వాత ఓటరుగా నమోదు కావాలంటే అడ్రస్ ప్రూఫ్ లాంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది :**

ఆగస్టు 3 లోగా ఎన్యూమరేషన్ ఫారాలను ఇచ్చినట్లయితే సులభంగా ఓటరు జాబితాలో పేరు నమోదు అవుతుందని నియోజకవర్గం ఎలక్ట్రోల్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆ తర్వాత పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలంటే అడ్రస్ ప్రూఫ్, వయస్సు ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అందుకే సులభంగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడానికి త్వరగా తమ ఎన్యూమరేషన్ ఫారాలను తీసుకుని పూర్తి చేసి ఇవ్వాలని సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు.



రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ చేయూత

**బుద్వేల్, జూలై 24 (ప్రభాత ఉదయం):**

పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛంద సంస్థలు చేయూతనివ్వడం సంతోషకరమైన విషయమని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉ న్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపల్లి శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాధమిక పాఠశాల లకు స్ట్రీట్ కాజ్ అనే స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు రెం డు వాటర్ ప్యూరిఫైర్లను బహుకరించారు. విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపల్లి శ్రీనివాస రావు స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి హాస్టళ్లలలో ఉంటు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించడానికి స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషకరమైన విషయమన్నారు. భవిష్యత్తులో పాఠశాల విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని విజప్తి చేశారు.

# ధర్నా చౌక్‌కి కదిలిన పటాన్చెరు యువతరం





**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో 300కు పైగా వాహనాలతో భారీ ర్యాలీ..**

**విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం..**

**ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడమే నేరమా..**

**విద్యార్థుల పోరాటానికి బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు..**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**

**పటాన్ చెరు , జూలై 24( ప్రభాత ఉదయం):**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ ప్రశ్నించిన వారిపై దమనకాండ కొనసాగిస్తోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న విద్యార్థి లోకానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా శుక్రవారం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులు, యువకులు ద్విచక్ర వాహనాలు, 300 పైగా కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని విమర్శించారు. గత 12 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో 158 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొన్నారు. నీట్ వంటి కీలకమైన జాతీయ స్థాయి పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం మూలంగా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరులో పారదర్శకత కరువైందని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంలో న్యాయం చేయాలంటూ లక్షలాదిమంది విద్యార్థులు ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా శాంతియుత నిరసన ప్రదర్శనలు చేపడుతుంటే.. అత్యంత పాషవికంగా లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగిస్తూ కేంద్ర ప్రభుత్వం నియంత పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడమే నేరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి విభాగం కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన బిజెపి డివిజన్ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి

**అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత**

**పటాన్ చెరు, జూలై 24 (ప్రభాత ఉదయం):**



బొల్లారం డివిజన్ పరిధిలో గత ఇరవై సంవత్సరాలుగా బిహార్ రాష్ట్రానికి చెందిన రాజేందర్ రామ్, శకుంతలా దేవి దంపతులు ఉపాధి కోసం వచ్చి నివాసముంటున్నారు. ఇటీవల శకుంతలా దేవి తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ విషాదకరమైన విషయాన్ని ఎస్సీ కాలనీకి చెందిన స్థానికులు బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా ఆర్థిక స్థితి లేక ఇబ్బంది పడుతున్నారని సాయం చేసి ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న ఆనంద్ కృష్ణారెడ్డి కాలనీకి చేరుకుని మృతురాలు శకుంతలా దేవి కుటుంబాన్ని ఓదార్చారు. ఆ పేద కుటుంబ పరిస్థితిని చూసి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం పది వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నామని పిలవగానే వచ్చి అందుకుంటూ కష్టకాలంలో అండగా ఎల్లప్పుడూ ఉండాలని ఆయనను కోరారు. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న తోటి మనిషిని ఆదుకోవడమే మన ప్రాథమిక బాధ్యత. సేవ చేయడానికి కులాలు, మతాలు, ప్రాంతాలు అడ్డురావు. ఎక్కడైనా సరే ఒక మనిషి కష్టాల్లో ఉన్నాడంటే ఆదుకోవడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు.

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గిలక రాజు ఎన్నిక

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలకు కృతజ్ఞతలు తెలిపిన గిలక రాజు**

**రాజేంద్రనగర్,జూలై24(ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ దేవరాజ్ భవన్‌లో గురువారం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగో మహాసభలో గిలక రాజును జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గిలక రాజు మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్న ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలుతో పాటు జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని,సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. అలాగే పార్టీ,సంఘం పట్ల విధేయుడిగా ఉంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. మహాసభలో పాల్గొన్న నాయకులు గిలక రాజుకు శుభాకాంక్షలు తెలియజేసి,ఆయన సేవలు సంఘ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.



## చదువుల తల్లికి అండగా ఎమ్మెల్యే

**ఉన్నత విద్య కోసం లక్షన్నర ఆర్థిక సహాయం**

**బాసర ట్రిపుల్ ఐటీలో చేరనున్న విద్యార్థిని హర్షిణికి ఉన్నత చదువులకు భరోసా**

**పటాన్ చెరు, జూలై 24 (ప్రభాత ఉదయం):**

పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదన్న సంకల్పంతో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. ఉన్నత విద్యను కొనసాగించే అవకాశాన్ని ఆర్థిక ఇబ్బందుల కారణంగా కోల్పోయే పరిస్థితిలో ఉన్న ఓ నిరుపేద విద్యార్థినికి లక్షన్నర ఆర్థిక సహాయాన్ని అందించి ఆమె విద్యా భవిష్యత్తుకు అండగా నిలిచారు. తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని హర్షిణి, 574 మార్కులతో ప్రతిష్ఠాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులతో ఫీజులు చెల్లించడం సాధ్యం కాక, ఉన్నత విద్యపై ఆశలు సన్నగిల్లాయి. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థినిని, ఆమె కుటుంబ సభ్యులను పిలిపించి ధైర్యం చెప్పడంతో పాటు, బాసర ట్రిపుల్‌ఐటీలో ఆరు సంవత్సరాల విద్యాభ్యాసానికి అవసరమైన ఫీజుల నిమిత్తం లక్షన్నర ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులు కేవలం ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదన్న లక్ష్యంతో హర్షిణి ఉన్నత విద్యాభ్యాసానికి అండగా నిలిచామని తెలిపారు. భవిష్యత్తులోను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అందించిన సహాయానికి విద్యార్థిని హర్షిణి, ఆమె కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## అత్యుత్తమ దర్యాప్తు కూడ కోర్టులో ఎందుకు విఫలమవుతుంది?

**దర్యాప్తు నాణ్యతపై తెలంగాణ పోలీస్ అకాడమీ వెబినార్**

**హైదరాబాద్, జూలై 24(ప్రభాత ఉదయం)**






ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారంఅనాటమీ ఆఫ్ యాన్ అక్విట్టల్: వై గుడ్ ఇన్వెస్టిగేషన్స్ ఫెయిల్ ఇన్ కోర్ట్స్" అనే అంశం రాష్ట్రవ్యాప్తంగా సబ్ ఇన్‌స్పెక్టర్ , అంతకంటే పై స్థాయి పోలీసు అధికారుల కోసం ప్రత్యేక వెబినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు అడ్వకేట్ పీయూష్ రాజ్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని, నాణ్యమైన దర్యాప్తు జరిగినప్పటికీ కోర్టులో నిందితులు నిర్దోషులుగా విడుదల కావడానికి దారితీసే ప్రధాన కారణాలను విశ్లేషిస్తూ విలువైన సూచనలు అందించారు. ఈ వెబినార్‌లో తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ , అకాడమీ ఇండోర్ ఫ్యాకల్టీ అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనిట్లలోని ఎస్ఐ మరియు అంతకంటే పై స్థాయి అధికారులు వెబ్ ద్వారా పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు. విచారణలో జరిగిన చిన్న చిన్న లోపాలు కూడా కోర్టులో కేసు బలహీనపడడానికి కారణమవుతాయని, ముఖ్యంగా మంచి పరిశోధనలో ఏడుగురు కిల్లర్స్"లిలి గా పేర్కొన్న ఏడు కీలక అంశాలపై పీయూష్ రాజ్ సవివరంగా వివరించారు. ఎఫ్ఐఆర్ నమోదు సమయంలో జరిగే లోపాలు.,నేరస్థల పరిరక్షణ, పంచనామా , పంచసాక్షుల నిర్వహణలో వైఫల్యాలు.,సాక్షుల వాంగ్మూలాల నమోదు సమయంలో జరిగే పొరపాట్లు,టెస్ట్ ఐడెంటిఫికేషన్ పరేడ్ లో జరిగే లోపాలు.,స్వాధీనం చేసుకున్న వస్తువుల చైన్ ఆఫ్ కస్టడీ దెబ్బతినడం.,చట్టబద్ధమైన సర్టిఫికెట్లు లేకుండా ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను సమర్పించడం.,కోర్టులో దర్యాప్తు అధికారి సాక్ష్యమిచ్చే సమయంలో జరిగే పొరపాట్లు. ఈ అంశాల్లో ఏ ఒక్క లోపం జరిగినా బలమైన కేసు కూడా కోర్టులో బలహీనపడే ప్రమాదం ఉందని ఆయన వివరించారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, డీజీపీ ,డైరెక్టర్, ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ఆదేశాలు, చొరవతో నిర్వహించిన ఈ వెబినార్ రాష్ట్రవ్యాప్తంగా పోలీసు అధికారుల దర్యాప్తు నైపుణ్యాలను మరింత మెరుగుపరచడంలో ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 285 మంది అధికారులు ఈ వెబినార్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్ వేమా శ్రీనివాసరెడ్డి, డి ఎస్ పి లు సతీష్ కుమార్, పి జీ రెడ్డి, ఆదూరి శ్రీనివాసరావు, దేవారెడ్డీ లు పాల్గొన్నారు.




## నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

**విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి వెంటనే రాజీనామా చేయాలి**


**ప్రజల హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

**కూకట్ పల్లి, జూలై 24(ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరసనకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన ర్యాలీలలో శుక్రవారం ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ విజయవంతంగా జరిగింది. శంషిగూడా చౌరస్తా నుంచి గుడ్ విల్ హోటల్ చౌరస్తా" వరకు డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, యువత భవిష్యత్తు కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ కి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులపై దాడులు, అరెస్టులకు వ్యతిరేకంగా నిరసనలు, ప్రజల నుండి లభిస్తున్న మద్దతును చూస్తుంటే, ప్రతిపక్ష నాయకులపై జరిగిన అక్రమ అరెస్టులకు కేంద్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకుల అరెస్టు ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధమని, నీట్ పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అణిచివేతకు పాల్పడుతుందని, నీట్ అక్రమాలకు బాధ్యత వహిస్తూ,(విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్) కారణమని, కావున వారు వెంటనే తమ పదవిని రాజీనామా చేయాలనీ "ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ డిమాండ్ చేశారు. ర్యాలీల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఈ నిరసన కార్యక్రమంలో తమ మద్దతు తెలియజేశారు. అగ్రనేతల అక్రమ అరెస్టులకు నిరసనగా, కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని ఖండిస్తూ, ఆల్విన్ కాలనీ డివిజన్ లో 'ధర్నా' ర్యాలీలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరుపై ప్రజలు భారీ ఎత్తున పాల్గొని శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు, యువకులు, టీం పట్వారీ తదితరులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శాసన మండలిలో చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డికి మాతృ వియోగం

**షాబాద్, జూలై 24 (ప్రభాత ఉదయం)**



పట్నం రుక్కమ్మ

మాజీ మంత్రి, శాసన మండలిలో చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ (95) గత కొద్దిరోజులుగా అస్వస్థతకు గురై హైదరాబాద్ లోని నిమ్స్ లో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం 7:45 తుదిశ్వాస విడిచారు. ఆమెకు ముగ్గురు కుమారులు ( కీశే పట్నం రాజేందర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి (కొడంగల్ మాజీ ఎంఎల్ఏ), కుమార్తె( పుల్ల నర్మదా రెడ్డి). స్వర్గీయ మాజీ హోం మంత్రి పీ. ఇంద్రారెడ్డి కీ స్వయాన పెద్ద అక్క. షాబాద్ మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి నానమ్మ. రుక్కమ్మ అంత్యక్రియలు శనివారం స్వగ్రామం షాబాద్ మండలం గొల్లూరుగూడలో జరగనున్నాయి. గత కొంత కాలంగా రుక్కమ్మ తీవ్ర అస్వస్థతకు గురైనట్టు తెలిసిన నేపథ్యంలో మాజీ హోం మంత్రులు పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి, హరీష్ రావు, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ సునీత రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూధనాచారి తదితరులు పరామర్శించారు.



## నేడు కిస్మత్‌పూర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బండ్లగూడ, జూలై 24(ప్రభాత ఉదయం)**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం సరఫరా లో శనివారం అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. మధ్యాహ్నం 12:00 గంటల నుండి 12:30 గంటల వరకు ధాత్రి ఎన్‌క్లేవ్ శ్రీనివాసం ఎన్‌క్లేవ్, ఓం నగర్, ధాత్రి ఎన్‌క్లేవ్, ఆనంద్ నగర్, శ్రీనివాసం ఎన్‌క్లేవ్, అశోక్ విహార్, సైబర్ శాంతి, పలాసియో విల్లాస్, ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు , దుర్గా దేవి ఫీడర్ పరిధిలోని ప్రాంతాలైన డి.డి. కాలనీ, మిడ్‌సిటీ కాలనీ, ఆదర్శ నగర్ రోడ్ నెం. 9,10, అభ్యుదయానగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ 60 చ.అ., మంచన్‌పల్లి ఎన్‌క్లేవ్, వీరబ్రహ్మేంద్ర కాలనీ, సత్య ఎన్‌క్లేవ్ , జాన్వి ఎన్‌క్లేవ్ మొదలైన వాటిలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య

**కూకట్ పల్లి, జూలై 24 (ప్రభాత ఉదయం)**



జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. కూకట్ పల్లిలోని ఏ ఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం మహాసభ నిర్వహించారు. ఆ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా జర్నలిస్టులను మోసం చేసింది అన్నారు. మూడు నెలలు గడుస్తున్నప్పటికీ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేని అసమర్థ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. సంఘం ఏర్పాటు నుండి నేటి వరకు నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యమత్యం తోనే అన్ని సాధ్యమవుతాయన్నారు. జర్నలిస్టులను విడదీయడం వల్ల వారి సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగే విధంగా ఇతర సంఘాలు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వంతోపాటు వారితో కుమ్మక్కైన జర్నలిస్టు సంఘాల ఎత్తులను చిత్తు చేసే విధంగా భవిష్యత్తులో వ్యూహాత్మక పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యత లోపించడం వల్ల కూకట్ పల్లి నియోజకవర్గంలోని జర్నలిస్టులు ఇప్పటికే చాలా వరకు నష్టపోయారని గుర్తు చేశారు. అనంతరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం కూకట్ పల్లి నియోజకవర్గ కమిటీని ప్రతిపాదించగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

**అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య :**

ప్రధాన కార్యదర్శిగా నాగుల అంజిబాబు, కోశాధికారిగా షబ్బీర్, ఉపాధ్యక్షులుగా బొమ్మ గోపి, కార్యవర్గ సభ్యులుగా నవీన్, సుజాత, నాగరాజు గౌడ్, శ్యాంసుందర్, సైదులు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్, టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగరాజు గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ రవికుమార్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు వంగాల కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉండాలి

## అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలి

## శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్

**కూకట్ పల్లి, జూలై 24 (ప్రభాత ఉదయం)**



ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ ముందుండాలని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలందరికీ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలో గల వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ, పాపి రెడ్డి నగర్, పాపారాయుడు నగర్, దీనబంధు కాలనీ, హనుమాన్ నగర్, ప్రగతి నగర్, ఆర్పి కాలనీ, వెంకటేశ్వర నగర్, రామకృష్ణ నగర్ కాలనీలోని బిఎల్ఓ/బిఎల్ఏలు, వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ప్రజాస్వామ్య పరిరక్షణలో పార్టీ బీఎల్ఏలు అందరూ ముందుండాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలందరూ చురుకుగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మహిళా నాయకులు ఏకాంత్ కల్పన గౌడ్, భాష్పక యాదగిరి, ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, పట్వారీ శశిధర్, కావూరి ప్రసాద్, పరశురాం, కృష్ణ, మన్నేపల్లి సాంబశివ రావు, ముత్తయ్య, ఆంజనేయులు, పోసాల రాజు, వెంకటేష్, మెహమూద్, ఏకనాథ్, మిరాజ్, నాగేందర్, ఉదయ్, రాంచందర్ గౌడ్, రవి కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు వసీం, ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు సామ్సన్, మహిళలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# తెలుగు రాష్ట్రాల్లో డ్రై పోర్టుల నిర్మాణం

## పారిశ్రామికాభివృద్ధికి కేంద్రం సుముఖం

## విజయవాడ ఎంపి ప్రశ్నకుమంత్రి లిఖిత సమాధానం

**న్యూఢిల్లీ,జులై 24 24(ప్రభాత ఉదయం)**



తెలుగు రాష్ట్రాల పారిశ్రామికాభివృద్ధి, ఎగుమతి-దిగుమతి రంగాలకు ఊతమిచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీ, తెలంగాణలోని చిట్యాల వద్ద కొత్త డ్రై పోర్టుల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో తెలంగాణలోని ఫతేపూర్ డ్రై పోర్టు ప్రాజెక్టుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు స్పష్టం చేసింది. ఈ వివరాలను విజయవాడ లోక్‌సభ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని) అడిగిన ప్రశ్నకు కేంద్ర ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ లిఖితపూ-ర్వక సమాధానంలో వెల్లడించారు. పారిశ్రామిక ఉత్పత్తుల రవాణా వ్యయాన్ని తగ్గించడం, ఎగుమతులను వేగవంతం చేయడం, అంతర్జాతీయ లాజిస్టిక్స్ వ్యవస్థతో అనుసంధానం కల్పించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం డ్రై పోర్టుల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా కస్టమ్స్ (సీబీఐసీ) ఆధ్వర్యంలోని అంతర్-మంత్రిత్వ కమిటీ ఇప్పటికే ఎనిమిది కొత్త డ్రై పోర్టుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిందని, మరో తొమ్మిది ప్రతిపాదనలు పరిశీలన దశలో ఉన్నాయని వెల్లడించారు. అందులో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీ, తెలంగాణలోని చిట్యాల ప్రతిపాదనలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.డ్రై పోర్టుల ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రాలను గ్రీన్, బ్లూ, రెడ్ జోన్‌లుగా విభజించినట్లు మంత్రి వివరించారు. లాజిస్టిక్స్ విస్తరణకు అవకాశాలు ఎక్కువగా ఉన్న తెలంగాణను గ్రీన్ జోన్లో చేర్చి, డ్రై పోర్టు ఏర్పాటు కోసం అవసరమైన కనీస భూవిస్తీర్ణాన్ని ఏడు హెక్టార్ల నుంచి మూడు హెక్టార్లకు తగ్గించడం ద్వారా పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌ను బ్లూ జోన్లో ఉంచి, పారిశ్రామిక డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో కొత్త డ్రై పోర్టులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. డ్రై పోర్టుల ఆర్థిక సాధ్యతను దృష్టిలో ఉంచుకుని ఒకదానికొకటి 100 కిలోమీటర్ల పరిధిలో కొత్త గ్రీన్‌ఫీల్డ్ డ్రై పోర్టులకు అనుమతి ఇవ్వబోమని, అలాగే సముద్ర ఓడరేవుకు 200 కిలోమీటర్లకు మించిన దూరంలో ఉన్న ప్రాంతాల్లో రైల్వే అనుసంధానంతో కూడిన ఐసీడీల ఏర్పాటుకు ప్రాధాన్యం కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పరిణామంతో ముఖ్యంగా శ్రీసిటీ పారిశ్రామిక ప్రాంతంలో పనిచేస్తున్న దేశీయ, అంతర్జాతీయ పరిశ్రమలకు భారీ ఊరట లభించే అవకాశముంది. దిగుమతి, ఎగుమతి సరుకుల రవాణా వ్యయం తగ్గడంతో పాటు సరుకు రవాణా వేగవంతం కావడం, ఎగుమతుల పోటీతత్వం పెరగడం, కొత్త పెట్టుబడులు ఆకర్షించడానికి కూడా ఇది దోహదపడుతుందని పారిశ్రామిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి తెలుగు రాష్ట్రాల పారిశ్రామిక అవసరాలను పార్లమెంట్ వేదికగా కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) చొరవను పారిశ్రామిక, వ్యాపార వర్గాలు స్వాగతిస్తున్నాయి. కేంద్ర పరిశీలనలో ఉన్న శ్రీసిటీ డ్రై పోర్టు ప్రతిపాదనకు తుది ఆమోదం లభిస్తే, ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ రంగంలో మరో కీలకమైలురాయిగా నిలవనుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.



# కేటీఆర్ జన్మదినం సందర్భంగా “గిఫ్ట్ ఏ స్మైల్

## మూసాపేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

## విద్యే గొప్ప బహుమతిగా.. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యం

## మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

**కూకట్ పల్లి, జూలై 24 (ప్రభాత ఉదయం)**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న “గిఫ్ట్ ఏ స్మైల్” సేవా కార్యక్రమాలు కూకట్ పల్లి నియోజకవర్గంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను పంపిణీ చేసి వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తూ, విద్యే జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ చేపట్టిన “గిఫ్ట్ ఏ స్మైల్” కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉపయోగపడే విద్యా సామగ్రిని అందించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పుస్తకాలను అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు తమలో చదువుపై మరింత ఆసక్తిని పెంపొందిస్తాయని, అవసరమైన సమయంలో అందించిన సహాయానికి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తూము నిఖిల్ కుమార్, అరుణ్, కృష్ణ, అర్జున్, కర్క నిఖిల్, దేవేందర్, క్రాంతి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. “గిఫ్ట్ ఏ స్మైల్” కార్యక్రమం ద్వారా కేటీఆర్ జన్మదినాన్ని వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పట్ల స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడే ప్రయత్నం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.



## మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధి పనులపై

# అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భేటీ

**మల్కాజ్‌గిరి, జూలై 24(ప్రభాత ఉదయం)**

ఈరోజు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ ఫైజాన్ అహ్మద్ ని కలిసి మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించి వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చర్చించిన ప్రధాన అంశాలు:మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో అసంపూర్ణంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడం.మచ్చ బొల్లారంలో గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ఏర్పాటు కోసం సుచిత్ర--బోయిన్‌పల్లి ప్రధాన రహదారిలోని డైరీ ఫార్మ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఆర్మీ భూమిలో ఒక ఎకరం స్థలం కేటాయించడం. అల్వాల్ గ్రామకంఠం స్థలంలో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించి, గ్రామకంఠం భూమిని పరిరక్షిస్తూ ఫైర్ స్టేషన్ నిర్మాణం చేపట్టడం.అల్వాల్‌లోని బాలసదన్ సఖి సెంటర్ సమీపంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయడం.పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్న సర్వే నంబర్లను అర్బన్ సీలింగ్ ల్యాండ్స్, వక్ఫ్ బోర్డు ప్రాపర్టీస్ నిషేధిత జాబితా (22-ఏ) నుండి తొలగించే చర్యలు చేపట్టడం.కౌకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఆర్మీ భూమి--ప్రభుత్వ భూమి సరిహద్దులను నిర్ధారించి ప్రహరీ నిర్మాణానికి మార్గం సుగమం చేయడం.కౌకూర్ దర్గా నుండి సింగాయిపల్లి బిట్స్ పిలానీ వరకు రహదారి నిర్మాణం చేపట్టడం.కౌకూర్ చెరువు నుండి యాప్రాల్ చెరువుకు వెళ్లే నీటి ప్రవాహ నాలాను ఆక్రమణల నుంచి పరిరక్షించడం.ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం ద్వారా అర్హులైన పేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలతో నిరంతరం సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఎమ్మెల్యే సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించి, సంబంధిత శాఖలతో చర్చించి సాధ్యమైనంత త్వరగా తగిన చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608